సాక్షి
అల్లూరి సీతారామరాజు జిల్లా


శనివారం । 8 । ఏప్రిల్ । 2023



రెండు పూరిళ్లు దగ్ధం
కూనవరం, రాజవొమ్మంగి మండలాల్లో సంభవించిన అగ్ని ప్రమాదాల్లో రెండు పూరిల్లు దగ్ధమయ్యాయి. 10లో



ప్రజారోగ్యానికి ప్రాధాన్యం
ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ రూ.కోట్లు వెచ్చిస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. 10లో



నీటి విడుదల నిలిపివేత
10లో
గోదావరి డెల్టా రబీ పంటలకు నీటి విడుదలను నిలిపివేశామని ఏపీ జెన్‌కో ఎస్‌ఈ కేకేవీ ప్రశాంత్‌కుమార్ తెలిపారు.

రంజాన్ వేళలు

అరకు/పాడేరు:
ఇఫ్తార్ (శని) 6-12 — సహర్ (ఆది) 4-30

రంపచోడవరం:
ఇఫ్తార్ (శని) 6-27 — సహర్ (ఆది) 4-33



కరపత్రాన్ని పంపిణీ చేస్తున్న పాడేరు ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి, ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,పార్టీ ఎస్టీసెల్ రాష్ట్ర అధ్యక్షురాలు వెంకటలక్ష్మి



తులభరంగి గ్రామంలో గడప గడపకు కార్యక్రమంలో పథకాలను వివరిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, పార్టీ శ్రేణులు



మిరియాలవారివీధిలో సంక్షేమ పథకాలపై ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తున్న రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి

జగనన్న భరోసాతో...
భవిష్యత్తుపై నమ్మకం

- జిల్లా వ్యాప్తంగా జగనన్న మా భవిష్యత్ కార్యక్రమం ప్రారంభం
- ఇంటింటికీ వెళ్లిన ఎమ్మెల్యేలు భాగ్యలక్ష్మి, పాల్గుణ, ధనలక్ష్మి
- పథకాలపై ప్రజాభిప్రాయాలను తెలుసుకున్న ప్రజాప్రతినిధులు
- ప్రజల నుంచి విశేష స్పందన

'జగనన్నే మా భవిష్యత్తు' కార్యక్రమం జిల్లాలో పెద్ద ఎత్తున ప్రారంభమైంది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, వైఎస్సార్‌సీపీ పార్టీ నేతలు సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులతో కలిసి ప్రజలను కలిశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానికి మధ్య తేడాను తెలియజేశారు. వారి అభిప్రాయాలను సైతం అడిగి తెలుసుకున్నారు. ప్రజా మద్దతు పుస్తకంలోని ప్రశ్నలు అడిగి ప్రజల అభిప్రాయాలను నమోదు చేశారు. ఇంటి యజమాని సెల్‌ఫోన్‌తో 8296082960 నెంబర్‌కు మిస్డ్ కాల్ ఇప్పించారు. ఎమ్మెల్యేలు కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి, అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి ప్రజలతో మమేకమయ్యారు. ఇంటి యజమాని సమ్మతితో 'మా నమ్మకం నువ్వే జగన్' స్టిక్కర్లను అతికించారు.

సాక్షి,పాడేరు: గిరిజనులకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నిత్యం అన్నివిధాలా అండగా ఉంటూ సంక్షేమపాలనతో మేలు చేస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు.మండలంలోని వంట్ల మామిడి సచివాలయం పరిధిలోని మారుమూల నందిగరువు, ఓనూరు, కొత్తపాలం, వంటిపాక, పిన్నలొచలి, చోడిపల్లి గ్రామాల్లో శుక్రవారం గడప గడపకు మనప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్.. మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక బుల్లిబాబు,ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జి.మాడుగుల జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, ఇతర పార్టీనేతలు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి 360 గడపలను సందర్శించారు. ప్రతీ ఇంటి వద్ద ప్రభుత్వ పథకాల బ్రోచర్లను గిరిజనులకు అందజేశారు. వారి యోగక్షేమాలను తెలుసుకున్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఫొటోలతో కూడిన స్టిక్కర్లను ప్రతి ఇంటివద్ద వారి ఆమోదంతో అతికించారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి జయహో నినాదాలు హోరెత్తాయి. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర, ఎన్నికల ప్రచార సమయంలో ఇచ్చిన హామీల్లో 96శాతం అమలుజేసి ఆదర్శ సీఎంగా దేశవ్యాప్తంగా గుర్తింపు పొందారన్నారు. తమ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను అమలు చేసిందన్నారు.ప్రతిపక్షాలు ప్రభుత్వంపై చేస్తున్న తప్పుడు ప్రచారాలను గ్రామ స్థాయిలోనే గిరిజనులు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వంట్లమామిడి సర్పంచ్ పాంగి రాంబాబు, జీ.కే.వీధి జెడ్పీటీసీ కిముడు శివరత్నం, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్‌పర్సన్ సరస్వతి, మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వనుగు బసవన్నదొర, సర్పంచ్‌లు వంతాల రాంబాబు, గెమ్మెలి అప్పలకొండ, కొర్రా మంగమ్మ, పరమేశ్వరి, చిలుకమ్మ, ఎంపీటీసీలు రామకృష్ణ పాత్రుడు, ఎర్రయ్యమ్మ, రాజేశ్వరి, చిప్పాడ మీనా, వైఎస్సార్‌సీపీ జోనల్ ఇన్‌చార్జి కిముడు విశ్వ శ్రీనివాస ప్రసాద్‌నాయుడు, మండల సచివాలయ కన్వీనర్ పలాసి కోటేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు దన్నేటి పలాసి రాంబాబు పాల్గొన్నారు.



తులభరంగిలో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

పెదబయలు: గిరిజన ప్రాంతంలో అన్నివర్గాల ప్రజల సుస్థిర అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బాటలు వేస్తున్నారని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. శుక్రవారం మండలంలోని పెదకోడాపల్లి పంచాయతీలో గడప గడపకు మన ప్రభుత్వం, జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహించారు. పంచాయతీలోని తులభరంగి, మెరకచింత, పెదకోడాపల్లి, పోయిపల్లి, పరదానిపుట్టు గ్రామాల్లో గడప గడపకు వెళ్లి సీఎం జగన్ మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాలు, సంక్షేమ పథకాలను వివరించారు. వారి అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లను అతికించారు. అర్హత కలిగిన ప్రతీ కుటుంబానికి రెండు నుంచి ఐదు పథకాల వరకు లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో గ్రామ సచివాలయం, గ్రామ వలంటీర్ వ్యవస్థ ద్వారా అన్ని సంక్షేమ పథకాలు ఇంటి వద్దకే అందుతున్నాయన్నారు. ఆయా ప్రాంతాల్లో 210 గడపలను సందర్శించారు. తులభరంగిలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెదబయలు మండలంలో ప్రభుత్వం పెద్ద ఎత్తున రోడ్ల నిర్మాణం జరుగుతుందని అన్నారు. గుత్తులపుట్టు నుంచి పెదకోడాపల్లి వరకు పెదకోడాపల్లి నుంచి బంగారుమామిడి వరకు రోడ్డుకు మరమ్మతులు, ఘాట్‌లో మలుపుల వద్ద విస్తరణ పనులు, బల్రోత్‌పుట్ నుంచి కుంతుర్ల వరకు తారు రోడ్డు నిర్మించినట్టు చెప్పారు. బంగారుమామిడి నుంచి గడుగుపల్లి, చేదుపుట్టు నుంచి మాటుగురువు మీదుగా ఉక్కుర్బ వరకు తారురోడ్డు నిర్మించినట్టు తెలిపారు. జల్‌జీవన్ మిషన్ ద్వారా ప్రతీ గ్రామానికి తాగునీటి సదుపాయం కల్పించినట్టు తెలిపారు. ఆయన పంచాయతీ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు. గిరిజన సాంప్రదాయం మేరకు డప్పు వాయిద్యాలతో బొట్టు పెట్టి ఆహ్వానించారు. జెడ్పీటీసీ కూడ బొంజుబాబు, ఎంపీడీవో ఎల్.పూర్ణయ్య, మండల ఇంజనీరింగ్ అధికారి సంజీవరావు, మాజీ జెడ్పీటీసీ సూర్యనాయణ, సర్పంచ్‌లు పలాసి మోహన్‌రావు, రవిశంకర్, ఎంపీటీసీ అప్పారావు, కన్వీనర్ గోపాలరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: రానున్న ఎన్నికలలో ప్రజలను ఓటు అడిగే హక్కు వైఎస్సార్‌సీపీకి మాత్రమే ఉందని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. శుక్రవారం మండలంలోని చెరకుంపాలెం గ్రామ సచివాలయ పరిధిలోని మిరియాలవారివీధిలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమానికి ఆమె శ్రీకారం చుట్టారు. ఆమెకు పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు. శాలువా కప్పి సత్కరించారు. ఎమ్మెల్యే ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆమె ఇంటింటికి వెళ్లి వైఎస్సార్ ప్రభుత్వం, మన సీఎం జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందాయా లేదా అని వారి అభిప్రాయాన్ని తెలుసుకున్నారు. మా భవిష్యత్తు నీవే జగనన్న అనే కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమం 20 వరకు జరుగుతుందని చెప్పారు. గృహసారథులు, కన్వీనర్లు, పార్టీ శ్రేణులు శక్తి వంచన లేకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో మరెక్కడా లేనన్ని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆదర్శంగా నిలిచారన్నారు. గత టీడీపీ పాలనలో ఒరిగిందేమీ లేదన్నారు. ప్రజల మదిలో గుర్తుండిపోయేలా పథకాలను జగనన్న ప్రవేశపెట్టారన్నారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, సర్పంచ్ దాసరి నాగేశ్వరావు, ఎంపీపీ గోము వెంకటలక్ష్మి, జెడ్పీటీసీ ఒడుగుల జ్యోతి, పార్టీ జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, వైస్ ఎంపీపీ చప్పా చంద్రరాణి, ఎంపీటీసీలు అవుగడ్డ నిర్మలాదేవి, కానెం అచ్చియమ్మ, సర్పంచ్‌లు కొంగర మురళీకృష్ణ, సవిరెల చంద్రుడు, బీంరెట్టి శుబ్బలక్ష్మి, ఆగూరి శుభలక్ష్మి, మిరియాల గణలక్ష్మి పాల్గొన్నారు.



మిరియాల వారి వీధిలో పార్టీ కార్యక్రమం స్టిక్కరును గడపకు అంటిస్తున్న ఎమ్మెల్యే ధనలక్ష్మి

ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా సంక్షేమ పాలన

పాడేరు రూరల్ : గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని సంక్షేమ పాలన రాష్ట్రంలో సీఎం జగన్ అమలు చేస్తున్నారని పాడేరు ఎమ్మెల్యే కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి అన్నారు. శుక్రవారం పాడేరులోని తన నివాసంలో జగనన్నే మ భవిష్యత్.. మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లను ఆమె, రాష్ట్ర ట్రికార్ చైర్మన్ శతక బుల్లిబాబు, వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ అధ్యక్షురాలు మత్స్యరాస వెంకటలక్ష్మిలతో కలిసి ఆవిష్కరించారు. పాడేరు నియోజకవర్గంలో 97 గ్రామ సచివాలయాల్లో 14రోజుల పాటు ఈ కార్యక్రమం నిర్వహించాలని ఆమె పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ప్రస్తుతం టీడీపీ రాష్ట్రంలో ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోయిందని, ప్రజా సమస్యలు వారికి పట్టడం లేదన్నారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చే అంశంపై విలేకరులు అడిగిన ప్రశ్నలకు ఆమె స్పందించారు. బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో కలపడానికి బీజం వేసింది గత టీడీపీ ప్రభుత్వమేనన్నారు. అప్పట్లో అసెంబ్లీలో తీర్మానం చేసిందన్నారు. ఇటీవల టీడీపీ నేత లోకేష్ తన యువగళం పాదయాత్రలో కూడా బోయ వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చారన్నారు. దీనిపై గిరిజన ప్రాంతాల్లో టీడీపీ నాయకులు ఎందుకు నోరు మెదపడం లేదన్నారు. మన్యంలో పార్టీ నేతలు ద్వంద్వ వైఖరి అవలంభిస్తున్నారన్నారు.



మా నమ్మకం నువ్వే జగన్ పోస్టర్లను విడుదల చేస్తున్న ఎమ్మెల్యే కొట్టగుళ్ల భాగ్యలక్ష్మి

న్యూస్‌రీల్

మావోయిస్టుల ల్యాండ్ మైన్లు స్వాధీనం?

సాక్షి, పాడేరు: జి.మాడుగుల మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో మావోయిస్టులకు చెందిన ల్యాండ్ మైన్స్‌ను పోలీసు బలగాలు స్వాధీనం చేసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది.నుర్మతి అవుట్‌పోస్ట్ పరిధిలోని అటవీ ప్రాంతంలో ఇటీవల పోలీసు బలగాలు కూంబింగ్ నిర్వహిస్తుండగా ల్యాండ్ మైన్స్‌ను గుర్తించినట్టు తెలుస్తోంది. భారీగానే పేలుడు సామగ్రిని స్వాధీనం చేసుకున్న కూంబింగ్ పోలీసు పార్టీలు వాటిని జి.మాడుగుల పోలీసుస్టేషన్‌కు తరలించినట్టు ప్రచారం జరుగుతోంది.

10 కిలోలు రూ.400

- భారీగా చింతపండు విక్రయాలు



పాడేరు పాత బస్టాండులో చింతపండును విక్రయిస్తున్న మహిళలు

సాక్షి, పాడేరు: ఏజెన్సీలోని ఈ ఏడాది చింతపండు దిగుబడులు ఆశాజనకంగా ఉండడంతో అమ్మకాలు కూడా అదేస్థాయిలో జరుగుతున్నాయి. మైదాన ప్రాంతాల్లో కూడా చింతపండుకు మంచి డిమాండ్ నెలకొంది. శుక్రవారం పాడేరు పాతబస్టాండు మార్కెట్‌కు పాడేరు, జి.మాడుగుల, హుకుంపేట, పెదబయలు మండలాల నుంచి గిరి రైతులు భారీగా చింతపండును బుట్టలతో తీసుకువచ్చి విక్రయించారు.వ్యాపారులు, వినియోగదారులు పోటాపోటీగా కొనుగోలు చేశారు. పది కిలోల బరువు తూగే బుట్ట చింతపండును రూ.400 ధరకు విక్రయించారు. గిరిజన సహకార సంస్థ బ్రాంచి కార్యాలయ ఆవరణలో చింతపండును కొనుగోలు చేసింది. పాతబస్టాండ్, మెయిన్‌రోడ్,సుంద్రుపుట్టు ప్రాంతాల్లో ఉదయం 10గంటల వరకు చింతపండు అమ్మకాలు భారీగానే జరిగాయి.

108లో ప్రసవం



శిశువును ఆశ కార్యకర్తకు అందిస్తున్న ఈఎంటీ ప్రేమ్‌కుమార్

మారేడుమిల్లి : గిరి మహిళ 108 అంబులెన్స్‌లో శుక్రవారం ప్రసవించింది. మండలంలోని ఎగవలస గ్రామానికి చెందిన గర్భిణి సాదల బొర్రమ్మకు పురిటి నొప్పులు రావడంతో బంధువులు బోదులూరు పీహెచ్‌సీకి తరలించారు. అక్కడ నుంచి రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి 108 అంబులెన్సులో తరలిస్తుండగా మార్గం మధ్యలో నొప్పులు ఎక్కువ కావడంతో 108 ఈఎంటీ ప్రేమ్ కుమార్, పైలెట్ ధనుంజయ్ సుఖ ప్రసవం చేశారు. ఆమె మగ బిడ్డకు జన్మనిచ్చింది. తల్లీబిడ్డ క్షేమంగా ఉన్నారని 108 సిబ్బంది తెలిపారు.

వాకపల్లి బాధిత మహిళలకు రూ.25 లక్షల నష్ట పరిహారం

- గిరిజన సంఘం రాష్ట్ర నేత కిల్లో సురేంద్ర డిమాండ్

సాక్షి,పాడేరు: వాకపల్లి గ్రామంలోని బాధిత ఆదివాసీ మహిళలకు రూ.25 లక్షల చొప్పున నష్ట పరిహారం ప్రభుత్వం చెల్లించాలని గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2007లో వాకపల్లి గ్రామంలోని 11మంది ఆదివాసీ మహిళలపై గ్రేహౌండ్స్ పోలీసులు లైంగిక దాడి చేశారని, అయితే నిందితులకు శిక్ష పడకపోవడం న్యాయ చరిత్రలో విషాద ఘటన అన్నారు. కోర్టు తీర్పు ప్రకారం అప్పట్లో దర్యాప్తు సక్రమంగా నిర్వహించని విచారణ అధికారులపై చర్యలు తీసుకోవాలని, బాధిత మహిళలకు నష్ట పరిహారం వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు పాంగి దనుర్జయ్,బి.మహేష్‌పడాల్ పాల్గొన్నారు.

జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీకి ఏర్పాట్లు

చింతపల్లి: వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాల పునఃప్రారంభానికి ప్రతి విద్యార్థికి జీవీకే కీట్లు అందజేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్ (మధ్యాహ్నభోజన పథకం)ఎ.సుబ్బారెడ్డి అన్నారు. శుక్రవారం చింతపల్లిలో పర్యటించిన ఆయన పదోతరగతి పరిక్ష కేంద్రాల ఏర్పాట్లను పరిశీలించారు. మండల విద్యాశాఖ అధికారులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవీకే-4 పంపిణీ ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. పాఠశాల పునఃప్రారంభం రోజే కిట్లు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కిట్లలో బ్యాగ్, షూ, బెల్ట్, సాక్స్, పాఠ్య పుస్తకాలు, డిక్షనరీలు అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష సీఎంవో ఎంజీ ప్రసాద్ ,ఏఎంవో భాస్కరావు, ఏపీవో పాత్రడు తదితరులు పాల్గొన్నారు.



పదోతరగతి పరీక్ష కేంద్రాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న విద్యాశాఖ అడిషనల్ డైరెక్టర్

స్టాక్ పాయింట్ల తనిఖీ

జి.మాడుగుల: జిల్లాలోని పలు మండలాల్లో జగనన్న విద్యా కానుక కిట్లకు సంబంధించి స్టాక్ పాయింట్లను శుక్రవారం విద్యాశాఖ ఎండీఎం అడిషనల్ డైరెక్టర్ ఎ.సుబ్బారెడ్డి తనిఖీ నిర్వహించారు. జి.మాడుగుల మండలంలో గాంధీనగర్, స్థానిక పాఠశాలలోని స్టాక్ పాయింట్లను ఆయన పరిశీలించారు. అలాగే పాడేరు, జీకే వీధి, చింతపల్లి మండలాల్లో ఆయన పర్యటించి అక్కడున్న జగనన్న విద్యాకానుక స్టాక్ పాయింట్లను పరిశీలించారు. సంబంధిత అధికారులు, సిబ్బంది వివరాలు తెలుసుకున్నారు. విద్యాశాఖ సీఎంవో ఏఎంవో, ఏపీవో, ఏఎస్‌వో, జీడీడీవో, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

ఈదురు గాలుల బీభత్సం

- ఇళ్లు, దుకాణాల పైకప్పులు ధ్వంసం
- రూ.5 లక్షలకు పైగా ఆస్తినష్టం
- కడుతుల గ్రామంలో తెగిపడిన విద్యుత్ వైర్లు

ముంచంగిపుట్టు: మండలంలో ఈదురు గాలులు బీభత్సం సృష్టించాయి. పనసపుట్టు పంచాయతీ లుక్కురు జంక్షన్ వద్ద ఉన్న జొర్లాయి చంద్రకళకు చెందిన కిరాణా, సిమెంట్ దుకాణాల పైకప్పులు ఈదురుగాలులకు ధ్వంసమయ్యాయి. దుకాణాల్లోని కిరాణా సరుకులు, సిమెంటు బస్తాలు తడిసి పాడయ్యాయి. ఆ సమయంలో దుకాణాల్లో ఎవరూ లేకపోవడంతో భారీ ప్రమాదం తప్పింది. సుమారు రూ.5 లక్షల మేర ఆస్తినష్టం సంభవించిందని యజమాని చంద్రకళ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న వైఎస్సార్‌సీపీ మండల నేత,,స్థానిక సర్పంచ్ భర్త తిరుపతిరావు, వైఎస్సార్‌సీపీ నేతలు పూర్ణరావు, రాంబాబు లుక్కురు సంఘటన స్థలానికి వెళ్లారు.జరిగిన నష్టాన్ని బాధితురాలు నుంచి తెలుసుకున్నారు. జరిగిన నష్టాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే జోలాపుట్టు పంచాయతీ లబ్బూరు గ్రామంలో వంతాల బంగారి ఇంటి పైకప్పు రేకులు ధ్వసం అయ్యాయి. పనసపుట్టు పంచాయతీ కడుతుల గ్రామంలో ఈదురు గాలులకు విద్యుత్ వైర్లు తెగిపడిపోయాయి. మంటలు చెలరేగాయి. సమాచారం తెలుసుకున్న విద్యుత్‌శాఖ అధికారులు సరఫరాను నిలిపివేశారు. కుడుతుల గ్రామ సమీపంలో భారీ పనస చెట్టు ఈదురు గాలులకు ఒరిగిపోయింది.

ముంచంగిపుట్టులో భారీ వర్షం

మండలంలో శుక్రవారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో ముంచంగిపుట్టు నుంచి పెదబయలు, జోలాపుట్టు ప్రధాన మార్గం వరద నీటితో నిడిపోయింది. రహదారులపై వర్షపు నీరు ఉధృతంగా ప్రవహించడంతో వాహనదారులు అంతా ఇబ్బందులు పద్దారు. వర్షంతో సాయంత్రం నుంచి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడింది. ప్రస్తుతం కురిసిన వర్షం జీడి, మామిడి పంటకు నష్టం కలుగుజేసిందని తెలిపింది.

లువ్వాసింగిలో పిడుగుపాటు

జి.మాడుగుల: మండలంలో లువ్వాసింగి గ్రామంలో గురువారం రాత్రి ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది.అదే సమయంలో సిల్వర్ చెట్టుపై పిడుగుపడటంతో నిలువునా మధ్యకు చీలిపోయింది. పక్కన ఉన్న ఇళ్లకు, ప్రజలకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.



లబ్బురు గ్రామంలో గాలులకు ధ్వంసమైన ఇంటి పైకప్పు



కదుతుల వద్ద గాలులకు తెగిపడిపోయిన విద్యుత్ వైర్లు



లువ్వాసింగిలో పిడుగుపాటుకు నిలువునా చీలిన సిల్వర్ చెట్టు

మోదకొండమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

దర్శించుకున్న పాడేరు ఐటీడీఏ పీవో అభిషేక్

సాక్షి, పాడేరు: పాడేరు ఐటీడీఏ పీవోగా నియమితులపై పాడేరు సబ్‌కలెక్టర్ వి.అభిషేక్ శుక్రవారం ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం స్థానిక మోదకొండమ్మతల్లిని దర్శించుకున్నారు. తండ్రి విజయ్‌కుమార్‌తో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సంప్రదాయ ప్రకారం ఆలయ కమిటీ ప్రతినిధులు అభిషేక్‌తోపాటు ఆయన తండ్రి విజయ్‌కుమార్‌ను శాలువాలు కప్పి సత్కరించారు. అమ్మవారి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి సింహాచలంనాయుడు, వుప్పల వెంకటరత్నం, శోభ తిరుపతి, రామారావు, పలువురు గిరిజన ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్స్యలింగేశ్వరునికి పూజలు

హుకుంపేట మండలంలోని ఆధ్యాత్మిక, పర్యాటక క్షేత్రం మత్స్యగుండంను సబ్‌కలెక్టర్ అభిషేక్, ఆయన తండ్రి విజయ్‌కుమార్ కలిసి సందర్శించారు. స్వామివారికి పూజలు అనంతరం గుండంలో మత్స్యదేవతలను దర్శించుకున్నారు. సర్పంచ్ మఠం శాంతికుమారి, మహిళా పోలీసుల సంఘం నేత సత్యవతి, గ్రామసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



పీవో అభిషేక్, తండ్రి విజయ్‌కుమార్‌లకు అమ్మవారి ఫొటో అందజేస్తున్న కమిటీ ప్రతినిధులు

భక్తిశ్రద్ధలతో గుడ్ ఫ్రైడే

- శిలువతో శాంతి ప్రదర్శన
- నిర్వహించిన క్రైస్తవ సోదరులు



పాడేరు సెయింటాన్స్ చర్చి ప్రాంతంలో శిలువతో శాంతి ప్రదర్శన చేస్తున్న క్రైస్తవ సోదరులు

సాక్షి, పాడేరు: గుడ్‌ఫ్రైడేను జిల్లా వ్యాప్తంగా క్రైస్తవ కుటుంబాలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నాయి. అన్ని ప్రార్థన మందిరాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు సాముహిక ప్రార్థనలు నిర్వహించారు. క్రీస్తు మానవాళికి ఇచ్చిన సందేశాన్ని క్రైస్తవ మత బోధకులు వివరించారు. పాడేరు పట్టణంలోని పలు ప్రార్థన మందిరాల్లో పాస్టర్లు తిమోతి, దైవకృప, ఎలీషా, సిస్టర్ వినొల్యా మాట్లాడుతూ జీసస్ త్యాగానికి, ప్రేమకు ప్రతీకగా గుడ్‌ఫ్రైడే పేర్కొన్నారు. సెయింటాన్స్ చర్చితో పాటు పలు ప్రార్థన మందిరాల వద్ద క్రైస్తవ సోదరులు శిలువలతో శాంతి ప్రదర్శన నిర్వహించారు.

క్లుప్తంగా

విద్యుత్‌షాక్‌తో రెండు గేదెల మృతి



మృత్యువాత పడిన గేదె

సీలేరు: స్థానిక కన్నాబి క్యాంపులో శుక్రవారం తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి షాక్‌కు గురై రెండు గేదెలు మృతిచెందాయి. సాయంత్రం వర్షం కురిసింది. ఆ సమయంలో రైతు గేదెలను తోలుకుని ఇంటికి వెళ్తుండగా అప్పటికే తెగిపడిన విద్యుత్ తీగలు తగిలి మృతి చెందాయి. దీంతో రైతు కన్నీరుమున్నీరుగా విలపించాడు. రూ.80 వేల వరకు నష్టం జరిగినట్టు అంచనా.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

మోతుగూడెం: స్థానిక పోలీస్ స్టేషన్ పరిధి ఒడియా క్యాంపు గ్రామం వద్దగల ఏపీజెన్‌కో పవర్ కెనాల్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్టు ఎస్ఐ సత్తిబాబు తెలిపారు. ఫోర్ బే గ్రామం వార్డు సభ్యుడు ప్రసాద్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ చెప్పారు. ప్రాథమిక సమాచారం మేరకు పవర్ కెనాల్ వద్దకు మంగళవారం ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు పసుపు రంగు స్కూటీపై వచ్చినట్టు తెలిపారు. స్కూటీని రోడ్ మీద ఉంచి కాలకృత్యాలు తీర్చుకోడానికి వెళ్లారు. వారిలో ఒక వ్యక్తి ప్రమాదవశాత్తు కెనాల్‌లో జారి పడి మునిగిపోయాడు. మిగతా ఇద్దరు వ్యక్తులు అతని ఆచూకీ కోసం వెతికినా లభించకపోవడంతో స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వకుండా వెళ్లిపోయారు. కెనాల్‌లో మునిగిపోయిన వ్యక్తి మృతదేహం శుక్రవారం ఉదయం ఫోర్ బే రిజర్వాయర్ వద్ద నీటిపై తేలుతుండడాన్ని గుర్తించినట్టు తెలిపారు. మృతుడి వయస్సు 35 సంవత్సరాలు ఉంటాయని, తెలుపు రంగు, లేత ఆకుపచ్చ జీన్స్ చొక్కా, నలుపు రంగు నైట్ ప్యాంటు ధరించినట్టు తెలిపారు. ఛాతీపై పచ్చబొట్టు ఉందన్నారు. వివరాలు తెలిసిన వారు 9440900757, 9963534821 అనే ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ కోరారు.

ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యం

- ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం చరిత్రాత్మకం
- పెదకోడాపల్లిలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ ప్రారంభం
- అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ



పెదకోడాపల్లి వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

పెదబయలు: జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజారోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తోందని, వైద్యం కోసం కోట్లాది రూపాయలు వెచ్చిస్తోందని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ అన్నారు. పెదబయలు మండలం పెదకోడాపల్లి గ్రామ సచివాలయ కేంద్రంలో రూ.17.50 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌ను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతీ పేదవాడికి ఖరీదైన వైద్యం అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా ప్రభుత్వం వైద్యరంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రతీ గ్రామ సచివాలయం పరిధిలో వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సేవలు అందుబాటులోకి తెచ్చారని, ఈ నెల 6 తేదీ నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఫ్యామిలీ డాక్టర్ సేవలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఈ కార్యక్రమం ద్వారా గిరిజన గ్రామాలకు ఎక్కువగా ఉపయోగపడుతుందన్నారు. గతంలో చిన్నపాటి జ్వరం వచ్చిన 40 కిలో మీటర్ల దూరంలో ఉన్న పెదబయలు, జిల్లా ఆస్పత్రులకు వెళ్లాల్సి వచ్చేదని ఇప్పుడు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా గిరిజనుల చెంతకే వైద్య సేవలు అందడం హర్షణీయమన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం చరిత్రాత్మకమన్నారు. ప్రతీ పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యులు, పూర్తి స్థాయిలో వైద్య సిబ్బంది అందుబాటులో ఉన్నారన్నారు. పాడేరు జిల్లా కేంద్రంలో మెడికల్ యూనివర్సిటీ రూ.500 కోట్లతో నిర్మాణం జరుగుతుందని, పనులు పూర్తయితే మెడికల్ అనుభంద కాలేజీలు అందుబాటులోకి వచ్చి మన గిరిజన యువతకు ఉపాధి లభిస్తోందన్నారు. ఆరోగ్య శ్రీ సేవలు రూ.1000 దాటితే ఆరోగ్య శ్రీ పథకంలో చేర్పించడం, 108.104 సేవలు మరింతా పారదర్శకంగా అమలు జరుగుతున్నాయన్నారు. ప్రతీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బర్త్ అండ్ వెయిటింగ్ హాళ్ల నిర్మాణాలు జరుగుతున్నట్టు చెప్పారు. ప్రభుత్వ సేవలు ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఎంపీడీవో పూర్ణయ్య, జెడ్పీటీసీ సభ్యుడు బొంజుబాబు, మండల ఇంజినీరింగ్ అధికారి సంజీవరావు, సర్పంచ్‌లు మోహన్‌రావు, రవిశంకర్, ఎంపీటీసీ సభ్యుడు అప్పారావు, మాజీ జెడ్పీటీసీ సభ్యుడు సూర్యనారాయణ, నాయకులు సింహాచలం, కనకరాజు. తమ్మన్న, గోపాలరావు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సింహాచలేశుడి ఉంగరం చోరీ చేస్తారా?

- సింహగిరిపై పలువురు భక్తులను ప్రశ్నించిన అర్చకులు
- మేం ఉంగరం దొంగిలించలేదంటూ కన్నీటిపర్యంతం
- నవ్వుల సందడిగా సాగిన వినోదోత్సవం



దర్శనానికి వచ్చిన విద్యార్థినులను ప్రశ్నిస్తున్న స్థానాచార్యులు



దొరికిన ఉంగాన్ని చూపిస్తున్న పురోహిత్ అలంకారి సీతారామాచార్యులు

సింహాచలం: సింహాద్రి అప్పన్న స్వామివారి దర్శనానికి వచ్చి ఆయన ఉంగరాన్నే దొంగిలిస్తారా.? అదేం పని.. మర్యాదగా చోరీ చేసిన ఉంగరాన్ని ఇచ్చేయండి.. లేదంటే పోలీసులకు అప్పగిస్తాం.. అంటూ సింహగిరికి వచ్చిన పలువురు భక్తులను దేవస్థానం స్థానాచార్యులు ప్రశ్నించేసరికి అంతా కంగుతిన్నారు.

మేం దొంగల్లా కనిపిస్తున్నామా?.. స్వామివారి దర్శనానికి వస్తే ఉంగరాన్ని దొంగతనం చేశారంటారేంటి? పైగా తాళ్లతో బంధిస్తారా? అంటూ భక్తులు ఆవేశంతో స్థానాచార్యులను ఎదురు ప్రశ్నించారు.

చూడండీ.. మీరు దొంగతనం చేసినట్లు మా దగ్గర ఆధారాలున్నాయి. మీరు ఉంగరాన్ని తీసిన దృశ్యం సీసీ కెమెరాల్లో రికార్డ్ అయింది. పోలీసులు రాకముందే ఉంగరాన్ని మర్యాదగా ఇచ్చేయండి.. అంటూ స్థానాచార్యులు మరింత గద్దించి అడగడంతో భక్తులు కన్నీటిపర్యంతమయ్యారు.

ఇదీ.. సింహగిరిపై శుక్రవారం నవ్వుల సందడిగా సాగిన శ్రీవరాహ లక్ష్మీనృసింహస్వామి వారి వినోదోత్సవం. చివరికి ఇదంతా వినోదోత్సవంలోని ఘట్టమని తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. తమకు మాత్రమే దక్కిన భాగ్యంగా భావించి ఆనందభరితులయ్యారు.

ఈ నెల ఒకటో తేదీ నుంచి వారం రోజుల పాటు జరుగుతున్న స్వామివారి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా గత గురువారం రాత్రి జరిగిన మృగయోత్సవంలో పోయిన స్వామివారి ఉంగరాన్ని వెతికే ఘట్టాన్ని శుక్రవారం ఉదయం వినోదోత్సవంగా నిర్వహించారు. ఏడు పరదాల్లో దాగున్న స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజస్వామిని రాజగోపురం వద్ద పల్లకిలో ఆశీనింపజేశారు. స్వామివారి దూతగా పురోహిత్ అలంకారి కరి సీతారామాచార్యులు కర్ర పట్టుకుని దర్శనానికి వచ్చిన పలువురు భక్తులను ఉంగరం దొంగిలించారంటూ తాళ్లతో బంధించి రాజగోపురం వద్దకు తీసుకొచ్చారు. అక్కడ స్థానాచార్యుడు టి.పి.రాజగోపాల్ వారిపై ప్రశ్నల వర్షం కురిపించారు. ఉత్సవం గురించి తెలియని వాళ్లు కన్నీటిపర్యంతం కాగా.. తెలిసిన భక్తులు నవ్వుతూ సమాధానం చెప్పారు. స్వామిపై ఉన్న ఒక్కో పరదా తొలగించగా.. చివరి పరదాలో ఉంగరం దొరికింది. స్వామివారి దర్శనానికి వచ్చిన పలువురు విద్యార్థులతో పాటు దేవస్థానం ప్రధానార్చకుడు గొడవర్తి శ్రీనివాసాచార్యులు, ట్రస్ట్ బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, వారణాసి దినేష్‌రాజ్, వంకాయల సాయినిర్మల, ఈఈ శ్రీనివాసరాజు, ఏఈవో శ్రీనివాసరావు, సూపరింటెండెంట్ అప్పలనాయుడు, వంటశాల సిబ్బంది, అర్చకులు ఈ వేడుకలో భాగస్వాములయ్యారు.

నేడు కూడా వందేభారత్ రీ షెడ్యూల్

తాటిచెట్లపాలెం (విశాఖ ఉత్తర) : విశాఖపట్నం నుంచి సికింద్రాబాద్ (20833)వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను శనివారం రీషెడ్యూల్ చేస్తున్నట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు. ఉదయం 5.45గంటలకు బయల్దేరవలసిన వందేభారత్ ఉదయం 8.15గంటలకు బయల్దేరుతున్నట్లు వాల్తేర్ డివిజన్ అధికారులు తెలిపారు. బుధవారం సికింద్రాబాద్ నుంచి విశాఖ వస్తున్న వందేభారత్ రైలుపై ఖమ్మం - విజయవాడ మధ్యలో దుండగులు జరిపిన రాళ్ల దాడిలో సి-8 కోచ్ అద్దాలు దెబ్బతినడం, ఆ కోచ్‌కు సంబంధించిన అద్దాన్ని గురువారం మార్పుచేశారు. ఈ కారణంగా ఈ రైలు గురువారం నుంచి ఆలస్యంగా నడుస్తోంది.

అప్పన్నకు శ్రీ పుష్పయాగం



శ్రీపుష్పయాగాన్ని నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: సింహగిరిపై వారం రోజులుగా జరుగుతున్న శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి వార్షిక కల్యాణ మహోత్సవాలు శుక్రవారం రాత్రితో ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా సాయంత్రం నుంచి స్వామికి శ్రీ పుష్పయాగాన్ని విశేషంగా నిర్వహించారు. స్వామి కల్యాణ ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు విశేషంగా పూలతో అలంకరించి.. ఆలయ కల్యాణ మండపంలో ఆళ్వారులతో సహా అధిష్టింపజేశారు. విష్వక్సేన పూజ, పుణ్యాహవాచనం నిర్వహించారు. పలు రకాల పుష్పాలతో పుష్పాంజలి సేవ చేశారు. విశేషంగా హారతులిచ్చారు. అనంతరం భోగమండపంలో ఉంజల్ సేవ చేపట్టారు. భక్తులు స్వామిని దర్శించుకున్నారు. దేవస్థానం స్థానాచార్యులు రాజగోపాల్, అర్చకులు సేవలను నిర్వహించారు. దేవస్థానం ఈవో త్రినాథరావు, ట్రస్ట్‌బోర్డు సభ్యులు గంట్ల శ్రీనుబాబు, వారణాసి దినేష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ నేతల చేరికలు



వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ నేతలకు కండువాలు కప్పి ఆహ్వానిస్తున్న అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ

సాక్షి, పాడేరు: ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సుపరిపాలన, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయకులు వైఎస్సార్ సీపీలో చేరుతున్నారు. పెదబయలు మండలంలోని మారుమూల లక్ష్మిపేట సచివాలయం పరిధిలోని అన్ని గ్రామాల్లోనూ వైఎస్సార్‌సీపీకి మంచి పట్టుంది. ఈ పంచాయతీలోని బల్లపురాయి గ్రామంలో 82 కుటుంబాలు ఉండగా, 73 కుటుంబాల గిరిజనులు ఇప్పటికే వైఎస్సార్‌సీపీలో ఉన్నారు. మిగిలిన 9 కుటుంబాలకు చెందిన టీడీపీ నేతలు వంతాల కోమటిరావు, వంతాల కృష్ణారావు, కొర్రా మల్లేష్, కొర్రా సత్తిబాబు, బరడా దేముడు, కొర్రా దత్తు, కొర్రా భాస్కరరావు, వంతాల నాగేశ్వరరావు, వంతాల బాలరాజులు శుక్రవారం రాత్రి పాడేరులోని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ నివాసంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి అరకు ఎమ్మెల్యే పార్టీ కండువాలను కప్పి వైఎస్సార్‌సీపీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన గిరిజనులు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయం లక్ష్యంగా పనిచేస్తామన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే పాల్గుణ చొరవతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. నియోజక అభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేస్తున్నారన్నారు.ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో గిరిజనుల సంక్షేమం సాధ్యమైందన్నారు. లక్ష్మిపేట సచివాలయం పరిధిలోని అన్ని గ్రామాల్లో గిరిజనులు వైఎస్సార్‌సీపీ కుటుంబం వెన్నంటి ఉండడం, సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్నే కోరుకోవడం శుభ పరిణామమన్నారు.

గోదావరి డెల్టాకు నీటి విడుదల నిలిపివేత

ఏపీ జెన్‌కో ఎస్ఈ ప్రశాంత్‌కుమార్

మోతుగూడెం: డొంకరాయి జలాశయం నుంచి గోదావరి డెల్టాలోని రబీ పంటలకు విడుదల చేసే నీటిని నిలిపివేశామని ఏపీ జెన్‌కో ఎస్ఈ కెకెవీ ప్రశాంత్‌కుమార్ తెలిపారు. స్థానిక విలేకరులతో మాట్లాడారు. రబీకి డొంకరాయి జలాశయం నుంచి ఈ ఏడాది విద్యుత్ లేకుండా 13.3 టీఎంసీల నీటిని విడుదల చేశామని తెలిపారు. గోదావరి డెల్టాకు పొల్లూరు జలవిద్యుత్ కేంద్రంలో విద్యుత్ ఉత్పత్తి అనంతరం విడుదలైన నీరు మాత్రమే గోదావరికి వెళుతుందన్నారు. బలిమెలలో ఆంధ్రా వాటాగా ప్రస్తుతం 11 టీఎంసీలు ఉన్నాయని,సీలేరు, డొంకరాయిలో నాలుగున్నర టీఎంసీలతో కలిసి మొత్తం 15.5 టీఎంసీలు మాత్రమే ఉందన్నారు. బలిమెల నుంచి ప్రస్తుతం ఆంధ్రా వాటాగా శుక్రవారం నుంచి 1500 క్యూసెక్కుల నీటిని గుంటవాడ జలాశయం లోకి తీసకుంటున్నామని తెలిపారు. వచ్చే వర్షాకాలం సీజన్ వరకు ఉన్న నీటిని సీలేరు, డొంకరాయిలో నాలుగున్నర టీఎంసీలతో కలసి మొత్తం 15.5టీఎంసీలు మాత్రమే ఉన్నయని తెలిపారు. బలిమెల నుంచి ప్రస్తుతం ఆంధ్రా వాటాగా శుక్రవారం నుంచి 1500 క్యూసెక్కుల నీటిని గుంటవాడ జలాశయం లోకి తీసకుంటున్నామన్నారు. వచ్చే వర్షాకాలం సీజన్ వకు ఉన్న నీటిని పొదుపుగా వాడుకుంటూ సీలేరు కాంప్లెక్స్ పరిధిలోని విద్యుత్ కేంద్రాలకు నీటి కొరత లేకుండా చర్యలు తీసుకుంటున్నమన్నారు.

గుర్తింపు లేక ఆ'వేద'న!

- సింహాచలం వేద ఆగమ పాఠశాలలో ఇదీ పరిస్థితి
- ఈ పాఠశాల జారీ చేసే సర్టిఫికెట్లకు లభించని ప్రాధాన్యత
- వీటితో అర్చక ఉద్యోగాలకు అర్హత లేకుండా పోతున్న వైనం



సర్టిఫికెట్లతో ఇటీవల కోర్సు పూర్తి చేసిన విద్యార్థులు



సింహాచలంలోని వేద ఆగమ పాఠశాల

సాక్షి, విశాఖపట్నం: తిరుపతి తర్వాత రాష్ట్రంలో సింహాచలం వేద ఆగమ పాఠశాలే పురాతనమైంది. ఎంతో విశిష్టత కలిగిన ఈ పాఠశాలకు చాలా ఏళ్లుగా 'గుర్తింపు' సమస్య వేధిస్తోంది. ఫలితంగా ఇక్కడ వేదాభ్యాసం చేసిన విద్యార్థులకిచ్చే సర్టిఫికెట్లు అక్కరకు రాకుండా పోతున్నాయన్న వేదన మిగులుతోంది. ప్రముఖ దేవస్థానం సింహాచలంలో ఏడు దశాబ్దాల కిందట 1954లో వేద ఆగమ పాఠశాల ఆవిర్భవించింది. అప్పట్నుంచి ఎందరో వేద పండితులను, ఘనాపాఠీలను తయారు చేసిన ఘన చరిత్ర ఈ పాఠశాలకు ఉంది. ఈ పాఠశాలలో వేదాన్ని అభ్యసించిన వారు రాష్ట్రంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాల్లో ప్రధానాచార్యులుగాను, ఘనాపాఠీలుగాను వెలుగొందారు. కానీ చాలా ఏళ్ల నుంచి ఇక్కడ విద్యార్థులకిచ్చే సర్టిఫికెట్లకు ప్రాధాన్యత లేకుండా పోయింది. అంతకు ముందు వరకు ఈ సర్టిఫికెట్లకు ఎంతో ప్రాధాన్యత ఉండేది. సుమారు 30 ఏళ్ల క్రితం దేవదాయ శాఖ అర్చక పరీక్షలు నిర్వహించడం మొదలు పెట్టినప్పట్నుంచి గుర్తింపు పొందిన వేద ఆగమ పాఠశాలల సర్టిఫికెట్లు పొందిన వారికే ఆ పోస్టుల్లో నియామకాలకు అనుమతిచ్చింది. సింహాచలం వేద ఆగమ పాఠశాలకు గుర్తింపు లేకపోవడంతో ఈ పాఠశాలలో అభ్యసించిన వారు దేవదాయ శాఖ అర్చక ఉద్యోగాలకు అర్హత పొందలేకపోతున్నారు. అంతేకాదు.. విదేశాల్లో అర్చకత్వం కోసం వెళ్లాలనుకున్న వారికీ ఈ సర్టిఫికెట్లు చెల్లుబాటు కావడం లేదు. దీంతో ఇలాంటి ఉద్యోగాల్లో చేరాలనుకున్న వారు, విదేశాలకు వెళ్లాలనుకున్న వారు ఈ పాఠశాలలో వేద ఆగమ శాస్త్రాలను అభ్యసించినప్పటికీ గుర్తింపు పొందిన మరో ప్రైవేటు వేద పాఠశాలలో మళ్లీ కోర్సును పూర్తి చేయాల్సి వస్తోంది. అలా ప్రైవేటు వేద పాఠశాలలో కోర్సు చేసి, సర్టిఫికెట్లను సమర్పించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది సింహాచలం వేద ఆగమ పాఠశాలలో అభ్యసించే విద్యార్థులకు ఇబ్బందికరంగా పరిణమిస్తోంది. దీనిపై ఈ వేద పాఠశాలకు గుర్తింపునివ్వాలని కోరుతూ గత ప్రభుత్వాల హయాంలో ప్రిన్సిపాళ్లు, మరికొందరు దేవదాయశాఖ కమిషనర్లకు లేఖలు రాశారు. కానీ ఈ పాఠశాల గుర్తింపునకు నోచుకోలేదు. దీంతో ఈ వేద ఆగమ పాఠశాలలో అభ్యసించిన వారి సర్టిఫికెట్లు ఉద్యోగాలకు, విదేశాలకు వెళ్లేందుకు అక్కరకు రావడం లేదన్న భావనలో ఉంటున్నారు. ఫలితంగా ఈ వేద ఆగమ పాఠశాలకు బదులు ఇతర ప్రాంతాల్లో గుర్తింపు పొందిన వేద పాఠశాలలో చేరుతున్నారని, దీంతో ఈ పాఠశాలలో చేరే వారి సంఖ్య తగ్గిపోతోందని అంటున్నారు.

వేద కోర్సులివీ..

సింహాచలం వేద ఆగమ పాఠశాలలో పాంచరాత్ర ఆగమం (వైష్ణవ), శైవాగమం, స్మార్తం, రుగ్వేద, యజుర్వేద, సామవేద, అధర్వణ వేద విభాగాలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో వేదం 12, ఆగమం 8, స్మార్తం 5 ఏళ్ల చొప్పున కోర్సులు ఉంటాయి. రాష్ట్రంలోని దాదాపు 10 జిల్లాల నుంచి విద్యార్థులు ఇక్కడ వేద విద్య అభ్యాసానికి వస్తుంటారు. ఇతర ప్రైవేటు వేద పాఠశాలలకు ఇస్తున్న మాదిరిగానే సింహాచలం వేద ఆగమ పాఠశాలకు కూడా గుర్తింపు ఇవ్వాలని, దీంతో తమ పిల్లల భవిష్యత్తుకు ఆ సర్టిఫికెట్లు పనికొస్తాయని వేద విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

చందనోత్సవ ఏర్పాట్ల పరిశీలన

సింహాచలం: ఈనెల 23న జరిగే శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామి చందనోత్సవానికి సంబంధించి ట్రాఫిక్ నియంత్రణపై ట్రాఫిక్ పోలీసులు శుక్రవారం సింహాచలంలో పర్యటించారు. భక్తుల ద్విచక్రవాహనాలు, కార్లను సింహగిరిపైకి అనుమతింకపోతుండటంతో కొండదిగువనే వాటిని పార్క్‌చేసే విధంగా ప్రణాళిక రూపొందించారు. దీనిలో భాగంగా ఆయా పార్కింగ్ ప్రదేశాలను నగర ట్రాఫిక్ ఏడీసీపీ అరీఫుల్లా, జోన్-2 ఇన్‌చార్జి ఏసీపీ భీమారావు, గోపాలపట్నం ట్రాఫిక్ సీఐ కె.అశోక్‌కుమార్, గోపాలపట్నం ఎస్ఐ కె.శ్రీనివాసరావు పలు ప్రాంతాల్లో పర్యటించారు. సింహాచలం దేవస్థానం ట్రాన్స్‌పోర్టు గ్యారేజీ, హవేలీ ప్రాంగణం, తొలిపావంచా వద్ద ప్రదేశాలను పరిశీలించారు. ఆయా ప్రాంతాల్లో పార్కింగ్‌కు ఏవిధమైన పనులు చేయాలో పరిశీలించారు. దేవస్థానం ఈఈ రాంబాబు కార్యక్రమంలో పాల్గొన్నారు.

రెండు పూరిళ్లు దగ్ధం



బాధిత కుటుంబానికి తక్షణ సహాయం అందిస్తున్న దృశ్యం

కూనవరం: మండల పరిధిలోని పంద్రాజుపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో ఓ పూరిల్లు దగ్ధమైంది. స్థానికుల కథనం ప్రకారం ఇంటి యజమాని పొడియం రామారావు తన భార్య ప్రసవించడంతో నాలుగు రోజుల నుంచి కోతులగుట్ట ప్రభుత్వ ఆస్పత్రిలో ఉంటున్నాడు. శుక్రవారం ఆకస్మికంగా ఇంట్లో పెద్ద ఎత్తున పొగ, మంటలు రావడంతో స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది వచ్చి మంటలను అదుపుచేశారు. అప్పటికే ఇంట్లో సామగ్రి కాలిబూడిదైంది. రూ.లక్ష నష్టం వాటిల్లిందని బాధితుడు తెలిపాడు. చినార్కూరు సర్పంచ్ సున్నం అభిరామ్, ఎంపీపీ పాయం రంగమ్మ,ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి, అధికారులకు సమాచారం ఇచ్చారు. ఆర్ఐ విగ్నేష్, వీఆర్వో ధర్మరాజు ఘటనా స్థలానికి చేరుకుని బాధితులకు తక్షణ సహాయం కింద 25 కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు.

లబ్బర్తిలో...

రాజవొమ్మంగి: మండలంలోని లబ్బర్తి గ్రామ శివారులో శుక్రవారం జరిగిన అగ్నిప్రమాదంలో పసగడుగుల బాపనయ్యకు చెందిన తాటాకిల్లు దగ్ధమైంది. పసగడుగుల సత్యవతి వంట చేస్తుండగా గ్యాస్ పొయ్యి నుంచి మంటలు ఎగసిపడి వ్యాపించాయి. స్థానిక యువకులు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.